# అపర భగీరథుడు మన వైఎస్సార్

**దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను వాడవాడలా నాయకులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. అపర భగీరథుడైన వైఎస్సార్ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలయ్యాయి. పేద ప్రజల కష్టాలు తీరాయి. దీంతో ఆయన ఇప్పటికీ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు.**


జమ్మలమడుగు : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే


కమలాపురం: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి

**పులివెందుల టౌన్/రూరల్ :** పట్టణంలోని వైఎస్సార్ జయమ్మ పార్కులో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకుడు బలరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రసూల్‌లు రైతుల ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కౌన్సిలర్లు కోడి రమణ, కిశోర్, సూరి, కృష్ణమూర్తి, సోపాల వీరా, చంద్రమౌళి, దాసరి చంద్రమౌళి, నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని ఫుడ్అండ్ సైన్స్‌కళాశాలలో అసోసియేట్ డీన్ ఎం.ఎస్.బేగ్ ఆధ్వర్యంలో విద్యార్థులు వైఎస్సార్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అలాగే వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో అచ్చివెళ్లి గ్రామానికి చెందిన రామిరెడ్డి గంగిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు రామిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, గంగాధరరెడ్డిలు పట్టణంలోని రోటరీపురంకు చెందిన పి.లావణ్య దివ్యాంగురాలికి వీల్‌చైర్‌ను వితరణగా అందించారు. జెఎన్‌టీయూ కళాశాలలో ప్రిన్సిపాల్ వసుంధర ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఇ.కొత్తపల్లె సచివాలయంలో పుష్పనాథరెడ్డి, బాలగంగిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డిలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

**సింహాద్రిపురం :** స్థానిక బస్టాండు ఆవరణలోని వైఎస్సార్ విగ్రహానికి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అలాగే గురిజాల టర్నింగ్, కొత్త కుమ్మరాంపల్లె కాలనీల్లో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. మార్కెట్‌యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజగోపాల్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, కృష్ణారెడ్డి, కుమార్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, విజయ్, సురేష్, భూషణం, జాఫర్, బషీర్, ఖాదర్‌వలి, కో ఆప్షన్ సభ్యులు నజీర్, ముజుబూర్, షబ్బీర్, గౌస్ పీరా, సర్పంచ్ రామ్మోహన్, సురేష్‌బాబు పాల్గొన్నారు.

**వేంపల్లె :** కడప రోడ్డులోని వైఎస్సార్ మెమోరియల్ పార్కులో ఉన్న వైఎస్సార్ విగ్రహం, పులివెందుల-రాయచోటి బైపాస్‌లో విగ్రహం, కడప రోడ్డులోని వైఎస్సార్ విగ్రహం, చింతలమడుగుపల్లెలోని పక్కీర్‌పల్లెలోని వైఎస్సార్ విగ్రహాలకు జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుళరెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. మాజీ జెడ్పీటీసీ షబ్బీర్‌వలి, మాజీ సర్పంచ్ ఆర్ఎల్వీ ప్రసాద్‌రెడ్డి, వృషభాచలేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ కె.వెంకటేష్, నిస్సార్‌బాషా, ఖాదర్‌బాషా, షామీర్, అసానయ్య, టైల్స్ మౌలా, బాబా ఫక్రుద్దీన్, నాయకులు శ్రీనివాసులరెడ్డి, ఆంజనేయులు, రాజగోపాల్‌రెడ్డి, రామగంగిరెడ్డి, నాగసుబ్బారెడ్డి, చంద్రశేఖర్, నాగేంద్ర పాల్గొన్నారు.

**వేముల :** బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, మండల కన్వీనర్ నాగేళ్ల సత్యప్రభావతమ్మ, జెడ్పీటీసీ కోగటం వెంకట బయపురెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి, పీసీబీ రాష్ట్ర డైరెక్టర్ మరకా శివకృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ రామాంజనమ్మలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేల్పుల గ్రామ సచివాలయ ప్రాంగణంలో వైఎస్సార్ విగ్రహానికి మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి నివాళులర్పించారు. పవన్ విశ్వేశ్వరరెడ్డి, నాగేళ్ల పవన్‌రెడ్డి, నాగేళ్ల హర్షవర్ధన్‌రెడ్డి, రాఘవరెడ్డి, చలపతి, వెంకటశివారెడ్డి, బస్సు సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, సూర్యుడు, కో ఆప్షన్ సభ్యులు మండి మాపీరా, డీసీసీ ఉపాధ్యక్షు లు ఆంజనేయులు, రాధాకృష్ణయ్య, గంగాధర, నారాయణస్వామి, గండి నాగభూషణం, గంగులయ్య, డిష్ గోపాల్, వెంకటరామిరెడ్డి, గంగిరెడ్డి, డీలర్ గంగిరెడ్డి, సర్పంచ్ చెన్నారెడ్డి పాల్గొన్నారు.

**లింగాల :** పెద్దకుడాల, మురారిచింతల, అంబకపల్లె, వెలిదండ్ల గ్రామాల్లోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఎంపీటీసీ పెద్దమల్లు గోవిందమ్మ, అనిల్‌కుమార్‌రెడ్డి, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**తొండూరు :** ఇనగలూరు బస్టాఫ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. శాప్ రాష్ట్ర డైరెక్టర్ రవీంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ తాలుకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, సర్పంచ్ గంగులయ్య, వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకుడు రామమునిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు శివశంకర్‌రెడ్డి, ఎంపీటీసీ విజయశంకర్, కో ఆప్షన్ మెంబర్ ప్రకాష్‌రావు, నాయకులు రమణారెడ్డి, వెంకటరామిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రామాంజిరెడ్డి, రజినికాంత్ రెడ్డి, గంగరాజు, గంగిరెడ్డి, రవీంద్రారెడ్డి, నాగరాజు, బంగారు మునెయ్య, చంద్రశేఖరరెడ్డి, రాజశేఖరరెడ్డి, రమేష్, రామనాథరెడ్డి పాల్గొన్నారు.

**కమలాపురం :** జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక అనాధ బాలుర ఛాత్రాలయంలో ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జున రెడ్డి వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులకు అన్నదానం ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, ఎన్‌సీ పుల్లారెడ్డి, కుప్పూరు మోహన్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, సాదిక్, సుధా కొండారెడ్డి, జగన్ మోహన్‌రెడ్డి, లక్ష్మీ నారాయణరెడ్డి, నిఖిల్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, రాజారెడ్డి, దేవదానం, మస్తానయ్య, శంకర్ రెడ్డి, గండి భాస్కర్, మర్రి సుబ్బన్న, జెట్టి నగేష్ పాల్గొన్నారు.

**చెన్నూరు :** వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి మహానేత విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించి కేక్‌ను కట్‌చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్ఆర్, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ఆర్, సర్పంచ్ సిద్దిగారి వెంకట సుబ్బయ్య, జేసీఎస్ మండల అధ్యక్షులు నిరంజన్‌రెడ్డి, మైనార్టీ నాయకులు, అన్వర్‌బాషా, వారిష్, హస్రత్, రబ్బు, మునీర్‌అహ్మద్, ఎంపీటీసీలు, సర్పంచులు ఎపాల్గొన్నారు. పెదబల్లె గణేష్‌రెడ్డి పాత బస్టాండులోని వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, ఎరసాని మోహన్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నారాయణరెడ్డి, రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

**వల్లూరు :** స్థానిక వైఎస్ విగ్రహానికి వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్, మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి నివాళులు అర్పించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ ఫణీంద్ర, జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, సర్పంచ్‌లు పుత్తా శ్రీనివాసులురెడ్డి, ఓబుల్‌రెడ్డి, ఎంపీటీసీ గంగయ్య, వెంకట్రామిరెడ్డి, శివకుమార్‌రెడ్డి, ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, బాబు, అయవారురెడ్డి, బాలిరెడ్డి, చంద్రారెడ్డి, శ్రీనివాసులు, శశికుమార్‌రెడ్డి, కరుణాకర్, ఓబులేసు, బాలచంద్ర పాల్గొన్నారు.

**చింతకొమ్మదిన్నె :** సీకేదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి ఊటుకూరు వైఎస్సార్ సర్కిల్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి కేకును కట్‌చేసి నివాళులర్పించారు. మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ కళాయాదవ్, మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివవాసులురెడ్డి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు వెంకటరెడ్డి, నారె నాగరాజు, సర్పంచులు మల్లికార్జునయాదవ్, సురేంద్రారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, 16వ డివిజన్ ఇన్‌చార్జి నాగిరెడ్డి ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

**పెండ్లిమర్రి :** వైఎస్ విగ్రహానికి జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి నివాళి అర్పించారు. తుమ్మలూరులో సర్పంచ్ శ్రీనువాసులు ఆధ్వర్యంలో విగ్రహానికి ఘనంగా నివాళి అర్పించారు. నాయకులు భాస్కర్, హుస్సేన్, మనోహర్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

**వీరపునాయునిపల్లె :** స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో, మూడురోడ్ల కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథరెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఉరుటూరు, గంగిరెడ్డిపల్లె, ఎన్.పాలగిరి గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించి కేక్ కట్ చేశారు. కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**జమ్మలమడుగు :** దేవగుడి గ్రామంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఉన్న విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ విజయలక్ష్మీ కౌన్సిలర్‌లతో కలసి నారాపుర స్వామి దేవాలయ సమీపంలోని విగ్రహానికి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వరరెడ్డి, ధన్నవాడ మహేశ్వరరెడ్డి, ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌మార్పల్ శ్రీను, మున్సిపల్‌వైస్ చైర్మన్ సింగరయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ రమణారెడ్డి, కౌన్సిలర్లు ముల్లాజానీ, పోచిరెడ్డి, కెకె రమణారెడ్డి పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి కార్యాలయంలో వేడుకలను కార్యాలయ కార్యదర్శి సీతారాముడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

**ఎర్రగుంట్ల :** పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి కేక్‌ను కట్ చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు. వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ నేత గుగ్గల మహేశ్వరరెడ్డి, కలమల్ల గ్రామ నాయకుడు నారపురెడ్డిల ఆధ్వర్యంలో విశ్వప్రేమ వృద్ధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

■ మండలంలోని తిప్పలూరులో దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం స్థానిక ప్రభుత్వ కార్యాలయ సముదాయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహంను ఏపీ రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ సలహాదారులు పీ నాగార్జునరెడ్డి, గ్రామ సర్పంచ్ అంబటి పార్వతమ్మ, రాష్ట్ర వ్యవసాయ మాజీ ప్రధాన సలహాదారుడు అంబటి కృష్ణారెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎర్రగుంట్ల కౌన్సిలర్ తుంగా వెంకట్రామిరెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

**కొండాపురం :** పాత ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నాయకులు చింతా రాజారెడ్డి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. మండల ఉపాధ్యక్షుడు కె.చంద్రశేఖర్‌రెడ్డి, పెద్దిరెడ్డి, శేఖర్, సుదర్శన్‌రెడ్డి,చౌటిపల్లె రామలింగేశ్వర్‌రెడ్డి, పి.నారాయణరెడ్డి, రామంజల్‌రెడ్డి, చోటు, సాయికుమార్, రామకృష్ణారెడ్డి, బుజ్జి, సద్దా ఆదినారాయణరెడ్డి, బాబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జమ్మలమడుగు రూరల్ (మైలవరం) :** మండలంలోని ధన్నవాడ గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జయశ్రీ, రైతుభరోసా చైర్మన్ శివరామిరెడ్డి, హుసేన్ సాహెబ్, వసంతకుమార్, ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.

**ముద్దనూరు :** స్థానిక నాలుగురోడ్ల కూడలిలో మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్‌ను కట్‌చేశారు. అలాగే కోడిగాండ్లపల్లెలో ఏసు కరుణాలయ అనాధాశ్రమంలో బ్రెడ్లు, పాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వారెడ్డి, రామచంద్రుడు, నవజ్యోత్‌రెడ్డి, గుర్రప్ప, సురేష్, భాస్కర్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, రమేష్, రామారెడ్డి, జెట్టి ప్రతాప్, రవికుమార్, గంగయ్య, మధుసూదన్‌రెడ్డి, గోపాల్, దస్తగిరి, సిద్ధు, సుబ్బయ్య పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్సార్ అగ్రిటెస్ట్ ల్యాబ్ ప్రారంభం

**ముద్దనూరు :** వైఎస్సార్ రైతు దినోత్సవం సందర్భంగా డాక్టర్ వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ భవనాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలు శనివారం ప్రారంభించారు. రూ.60లక్షలతో ల్యాబ్‌ను నిర్మించినట్లు తెలిపారు. ఈ ప్రయోగశాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు అందుతాయని ఏడీఏ వెంకసుబ్బయ్య, ఏఓ వెంకటకృష్ణారెడ్డిలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి, సర్పంచ్ సరళ, ఎర్రగుంట్ల మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ ఉమాదేవి, ఎంపీటీసీ పుష్పలత, ఇంద్రాణి, వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒబెరాయ్ హోటల్ శంకుస్థాపన పనుల పరిశీలన

**జమ్మలమడుగు :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా గండికోట ప్రాంతంలో ఒబెరాయ్ హోటల్ నిర్మాణానికి శంకుస్థాపన పనులను ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఆదివారం ఉదయం 9గంటల నుంచి ముఖ్యమంత్రి పర్యటన ఉండటంతో పనులను వేగవంతంగా పూర్తిచేయాలంటూ అధికారులకు సూచించారు.

## ఉత్తమ రైతులకు సత్కారం


ఉత్తమ రైతులను సత్కరిస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి, తదితరులు

**పులివెందుల :** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రైతుల పక్షపాతి అని వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ విభాగపు రాష్ట్ర కార్యదర్శి వైఎస్ అభిషేక్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి, రైతు దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఉత్తమ రైతులను ఒక్కో మండలం తరపున ఇద్దరు రైతులను ఎంపిక చేసి మార్కెట్ యార్డులో వైఎస్ అభిషేక్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకుడు బలరామిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్పల చేతులమీదుగా ఘనంగా సత్కరించి సంప్రదాయ దుస్తులను బహుకరణ చేశారు. అంతకమునుపు మార్కెట్ యార్డు కార్యాలయంలో దివంగత సీఎం వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సందర్భంగా వైఎస్ అభిషేక్‌రెడ్డి మాట్లాడుతూ దివంగత వైఎస్సార్ రైతన్నలు ఎప్పటికి మరిచిపోలేని విధంగా ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టి రాష్ట్ర రైతన్నల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కోడి రమణ, కిశోర్, డేనియల్, సిద్ధయ్య, కర్ణపాపాయపల్లె రమేష్, తుమ్మలపల్లె మహేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





పులివెందులలో వైఎస్సార్ జయంతి కేక్‌ను కట్‌చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్


సింహాద్రిపురంలో కేక్ కట్‌చేస్తున్న మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి


వేంపల్లెలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి


వేములలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మండల ఇన్‌చార్జి, తదితరులు


లింగాల : విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీటీసీ గోవిందమ్మ, తదితరులు


తొండూరు : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


సీకేదిన్నెలో కేక్ కట్‌చేస్తున్న జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి


పెండ్లిమర్రిలో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న జెడ్పీవైస్ చైర్మన్ బాలయ్య


వీఎన్‌పల్లెలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి


ముద్దనూరులో వైఎస్సార్ చిత్రపటానికి పూలు చల్లుతున్న అభిమానులు


చెన్నూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు


వల్లూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి


ఎర్రగుంట్లలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం


ఎర్రగుంట్ల : తిప్పలూరులో వైఎస్సార్ విగ్రహంను ప్రారంభిస్తున్న అంబటి కృష్ణారెడ్డి, పార్వతమ్మలు


కొండాపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

